ఈ హ్యాండ్ బోరును ఉపయోగంలోకి తీసుకురారా

కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ట్రాష్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కోవూరు మండలం గంగవరం పంచాయతీ ప్రధాన రహదారి సమీపంలో పిచ్చి చెట్ల మధ్య హ్యాండ్ బోరు ఉంది. ప్రస్తుతం వేసవి కావడంతో ఈ హ్యాండ్ బోరు పరిసరాలను శుభ్రం చేసి దీనిని వినియోగంలోకి తెచ్చేలా సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతూన్నరు.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారం ఏమిటి?

లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న

నెల్లూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేం దుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఏమిటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ప్రశ్నించారు. ఈ మేరకు పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి ఆయన లోక్‌సభలో పలు ప్రశ్నలు వేశారు. 2024 నుంచి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అనుబంధంగా కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుందో వివరించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు తెలియజేయాలని కోరారు. డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ద్వారా ఏదైనా పథకాలు అమలు చేయబడుతున్నాయా అని ఆరా తీశారు. ఏపీలో గత ఐదేళ్లలో, ప్రస్తుత సంవత్సరంలో డిపిఐఐటి ద్వారా వివిధ పథకాల క్రింద మంజూరు చేయబడిన నిధుల వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పరిశ్రమ అనేది రాష్ట్ర అంశమని, ఆయా రాష్ట్రాలు వాటి అవసరాలకు అనుగుణంగా తమ సొంత పారిశ్రామిక విధానాలను రూపొందించుకుంటాయన్నారు. అయినప్పటికీ దేశంలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎన్ఐసిడిపి) వంటి వాటి ద్వారా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్స హించడానికి, దేశీయ, విదేశీ పెట్టుబడులను పెంచడానికి కేంద్రం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఇండియన్ ఫుట్వేర్ అండ్ లెదర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, ఈశాన్య పారిశ్రామిక మరియు పెట్టుబడి ప్రోత్సాహక విధానం, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్, పిఎం గతి శక్తి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటివి ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా పరిశ్రమల స్థాపనను సులభతరం చేసేలా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ఎఫ్‌డిఐ సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. కింద, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో 20 ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్లో కృష్ణపట్నం నోడ్, కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియా, ఓర్వకల్ ఇండస్ట్రియల్ ఏరియా అనే 3 ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వబడిందని చెప్పారు. గత 5 సంవత్సరాలు, ప్రస్తుత సంవత్సరంలో నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ఐసిడిఐటి) కింద ఆంధ్రప్రదేశ్‌కు డిపిఐఐటి 531.36 కోట్లను అందించిందని చెప్పారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ని అమలు చేస్తోందని, ఈ పథకం కింద 2024- 25లో ఆంధ్రప్రదేశ్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రూ. 4966.595 లక్షలు విడుదలయ్యాయని చెప్పారు. టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ 7 పిఎం మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ రీజియన్, అపెరల్ పార్కులను 2021 - 22 నుంచి 2027 - 28 మధ్య ఏర్పాటు చేసేందుకు రూ 4,445 తో ఆమోదించిందని చెప్పారు. అలాగే టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులను పెంచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఎగుమతులను పెంచడమే లక్ష్యంగా మంత్రిత్వ శాఖ స్కీమ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ పార్క్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్ఐటిపిఆధ్వర్యంలో నాలుగు టెక్స్‌టైల్స్ పార్కులు ఉన్నాయని, వాటిలో ఒకటి పూర్తవగా, 3 వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు.

ప్రభుత్వ విద్యారంగ పునాదులు మరింత పటిష్టం చేయాలి

శాసనసభలో కోవూరు ఎమ్మెల్యే

కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త : మనబడి , మన భవి ష్యత్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శాసన సభలో క్షేత్రస్థాయిలో ఆమె విద్యారంగ సమస్యలను ప్రస్తావించారు. ఆమె మాట్లాడుతూ పునాది బాగుంటేనే కట్టిన భవనం పటిష్టంగా ఉంటుంది అనే విధంగా ప్రభుత్వ పాఠశాల బాగుంటేనే విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగవుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యాబోధన అందిస్తే విద్యార్థుల భవిష్యత్తు కూడా బాగుంటుందన్నారు. ప్రధానంగా విద్యారంగంలో వినూత్న సంస్కరణలు చేస్తూ ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజా సేవ చేయడానికే అని నిరూపిస్తున్న మంత్రి నారా లోకేష్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులను ఒకే వేదికపై తీసుకొచ్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని మంత్రి మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 117 రద్దుతో పాఠశాల విద్యకు ఊపిరి పోశారన్నారు. ప్రస్తుతం మనబడి- మన భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ప్రధానంగా పాఠశాల స్థాయిలో నాణ్య మైన విద్యను అందించడంపై మహారాష్ట్రలో మజీసిక్వాన్, డిల్లీలో శిక్షా జాగృత అభియాన్ కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని, అదే తరహాలో మన రాష్ట్రంలో కూడా ఉపాధ్యా యులకు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికతపై శిక్షణ ఇచ్చేలా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. 2027 సంవత్సరం నాటికి కోవూరు నియో జకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం సురక్షిత తాగునీరు, ఇతర మౌలిక సదు పాయాలు పూర్తిస్థాయిలో కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లాలో 4వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు : జేసి

నెల్లూరు, కలెక్టరేట్, మార్చి 11, ప్రభాతవార్త జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 4007.240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 706.200 మెట్రిక్ టన్నుల ధా న్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రక టించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంట ల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతులందరూ కూడా ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోకుండా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

"వ్యర్థాలతో కళాకృతుల నిర్మాణం" ప్రశంసనీయం: కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 11 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం సుందరీకరణ పనుల్లో భాగంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం లాన్‌లో " వేస్ట్‌టుఆర్ట్" ఆలోచనలతో నూతనంగా నిర్మించిన సింహం ఆకృతిని కమిషనర్ సూర్యతేజ మంగళవారం ఆవిష్కరించారు. కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యర్థాలను తిరిగి వినియో గించేలా కళాకృతులను రూపొందించి, ప్రజల్లో చైత న్యం కల్పించడమే ధ్యేయంగా సుందరీకరణ పనులను చేపట్టామని తెలిపారు. "వ్యర్థాలతో కళాకృతులు" అంశంతో వాడిపడేసిన రబ్బర్ ముక్కలతో సింహం ఆకృతిని సృజనాత్మకంగా రూపొందించారని కమిషనర్ ప్రశంసించారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మార్చి11,ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 56.230 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 1150, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.423 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

అసంపూర్తి గృహనిర్మాణాలకు అదనపు ఆర్థిక సాయం

- ఎస్టీలకు రూ.75వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50వేలు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు ప్రయోజనం
- జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు కలెక్టరేట్,మార్చి 11, ప్రభాతవార్త 2019 - 24మధ్యకాలంలో బీసీ,ఎస్సీ, ఎస్టీలకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశలలో అసం పూర్తిగా నిర్మాణంలో వున్న ఇళ్లను పూర్తి చేయ డా నికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా ఆనంద్ తెలిపారు. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీచేసిన జి.ఓ.ఆర్టీ నెం.9,తేది.10.03. 2025 ఉత్తర్వులు అందినట్లు చెప్పారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు, అత్యంత వెనుకబడిన గిరిజనులకు రూ. లక్ష అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లు ఏర్పరచాలనే దృఢనిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. పిఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై ఇంక నూ వివిధ దశలలో నిర్మాణంలో వున్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించి ఆ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ 1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) 1.0,పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్ప టికే గృహాలను మంజూరు చేసిన లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం అందజేసే యూనిట్ కాస్టు రూ. 1.80 లక్షలకు అదనంగా ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషిచేయాలని సూచించారు.

- జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు రూ. 1199.85 కోట్లు నిధులు మంజూరు : కలెక్టర్

ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయం వలన జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలోని ఆత్మకూరులో 8467, కందుకూరులో 6159, కావలిలో 10779, కోవూరులో 8696, నెల్లూరుసిటీలో 6690, నెల్లూరురూరల్ 8400, సర్వేపల్లి 19267, ఉదయగిరిలో 6886 ఇళ్లకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు రూ.1199.85 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయిన లబ్ధిదారులందరూ జూన్ నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. లబ్ధిదారులందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని సొంతింటికల సాకారం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అదే విధంగా నూతనంగా పిఎమ్ ఏవై (అర్బన్) బిఎల్సీ 2.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) 2.0,పి.ఎం.జన్మన్ తదితర పథకాల క్రింద యూనిట్ కాస్టుగా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

భారత ఎన్నికల సంఘం చర్చకు ఆహ్వానం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 11, ప్రభాతవార్త ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు, సీనియర్ నేతలను ఎన్నికల సంఘం చర్చకు ఆహ్వానించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఒ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం, ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి ఎటువంటి పరిష్కారం లభించని సమస్యలపై సూచనలు కోరిందనీ, మేరకు ఈసీ మంగళవారం రాజకీయ పార్టీలకు వ్యక్తిగతంగా ఒక లేఖను పంపిందన్నారు. అదనంగా, పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ సభ్యులతో చర్చించేందుకు కూడా అవకాశం ఇచ్చిందన్నారు. పార్టీ సభ్యులతో పరస్పర అనుకూల సమయానికి సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రక్రియలను చట్టబద్ధమైన మార్గంలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుందనీ పేర్కొన్నారు. గత వారం జరిగిన ఈసీఐ సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని సీఎఈఓలు, డీఈఓలు, ఈఆర్ఓలకు రాజకీయ పార్టీలతో తరచుగా సమావేశాలు నిర్వహించాలని సూచించారని తెలిపారు. ఈ సమావేశాల్లో అందిన ఏవైనా సూచనలను ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన వ్యవస్థలో పరిష్కరించి, తీసుకున్న చర్యల నివేదికను మార్చి 31, 2025 నాటికి ఎన్నికల సంఘానికి సమర్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించిందని తెలిపారు. అలాగే, రాజకీయ పార్టీలు ఈ వికేంద్రీకృత చర్చా విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు, భారత రాజ్యాంగం, చట్టపరమైన ఎన్నికల విధానానికి అనుగుణంగా గుర్తించిన 28 ప్రధాన స్టేక్ హోల్డర్లలో ఒకటనీ ఎన్నికల సంఘం పంపిన లేఖలో, ప్రజాప్రతినిధుల చట్టం 1950, 1951, ఓటర్ల నమోదు నిబంధనలు 1960, ఎన్నికల నిబంధనలు 1961, గౌరవనీయమైన సుప్రీంకోర్టు ఉత్తర్వులు, మార్గదర్శకాలు, అలాగే ఎన్నికల సంఘం విడుదల చేసిన మాన్యువల్స్ హ్యాండ్‌బుక్‌లను ప్రస్తావించింది. ఇవన్నీ పారదర్శకమైన, చట్టపరమైన ఎన్నికల నిర్వహణకు సహకరించే విధంగా రూపొందించబడ్డాయనీ ఎన్నికల సంఘం పేర్కొందని , ఈ మేరకు ఎన్నికల సంఘం డైరెక్టర్ అనుజ్ చందక్ పత్రికా ప్రకటన విడుదల చేశారనీ కలెక్టర్ ఆనంద్ తెలిపారు.

మొండి బకాయి దారులనుంచి పన్నులు వసూలు చేయండి : కమిషనర్ సూర్యతేజ



నెల్లూరు కార్పొరేషన్,మార్చి 11 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను మొండి బకాయిదారులనుంచి పన్ను లను వసూలు చేయాలని కమిషనర్ సూర్యతేజ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. రెవెన్యూ విభాగం, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ పన్ను బకాయిదారులు ఈ నెల చివరిలోపు బకాయిలు మొత్తం చెల్లించేలా కృషి చేయాలని సూ చించారు. రెవెన్యూ వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యదర్శులను కమిషనర్ అభినందించారు. మార్చి నెలలో పన్ను వసూళ్లలో ఉన్నత లక్ష్యాలను సాధించిన పదిమంది అడ్మిన్ కార్యదర్శులకు ప్రోత్సాహకాలను అందిస్తామని ప్రకటించారు. ఈ నెల చివరి నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించని వారికి, తక్కువ శాతం వసూలను చేపట్టిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. గత ఏడాదికన్నా ఈ ఆర్థిక సంవత్సరం 7.5 కోట్ల రూపాయలు అధికంగా పనులను వసూలు చేశామని ఇదే విధంగా 100 లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పన్ను వసూళ్లలో ముందు వరసలో నిలిచే కార్పొరేషన్లలో నెల్లూరు నగర పాలక సంస్థను నిలిపేందుకు ప్రతి ఒక్కరు ప్రణాళికాబద్ధంగా వసూళ్లను చేపట్టాలని కమిషనర్ ఆకాంక్షించారు. నక్ష సర్వే ద్వారా గృహాల, భవనాల ఖచ్చితమైన కొలతలు, వివరాలు అందుతాయని తెలిపారు. పన్ను చెల్లించడంలో ఇప్పటికీ జాప్యం చేస్తున్న కమర్షియల్ భవన యజమానులకు ఆస్తి జప్తు చేస్తానని హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఖాళీ స్థలాలకు పన్నులు విధించేందుకు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో మార్కెట్ విలువను తెలుసుకుని దాని ప్రకారంగా ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి పన్నులను వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్థానిక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చెరువులో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్ లను బిగించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. నగరాభివృద్ధికి అవసరమైన మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు పన్నుల వసూళ్లు తప్పనిసరి అని, ప్రజలంతా సకాలంలో పన్నులను చెల్లించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తు చర్యలు చేపట్టండి : జిల్లా ఎస్పి జి .కృష్ణ కాంత్

కలువాయి మార్చి 11 ప్రభాతవార్త అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్ తెలిపారు.కలువాయి పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పి జి.కృష్ణ కాంత్ సందర్శించారు. ఇందులో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పచ్చదనంతో కూడిన మొక్కలను పెంచాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌ను కంపారేటివ్ క్రైమ్ చార్ట్‌ను,స్టేషన్ మ్యాప్,ఆయా పరిధిలో ఉన్న హైవే బ్లాక్ స్పాట్లను, పరిశీలించి రోడ్డు ప్రమాదాల నివారణ,హిట్,రన్ కేసులు పూర్తి స్థాయి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సిసిటిఎన్ఎస్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించి జనరల్ డైరీ,స్టేషన్ అధికారులు సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.అదే విధంగా బైక్,ఇతర దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి బృందాలతో రికవరీ చేయాలని స్టేషన్ సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకోవడం తోపాటు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. గత రెండు రోజుల నుండి మండలంలో వరుసగా జరిగిన కోడి పందాలు,పేకాట స్థావరాలపై జరిగిన దాడులు తదితర విషయాలపై జిల్లా ఎస్పి కృష్ణకాంత్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌బిడిఎస్‌పి కె.శ్రీనివాసరావు, రాపూరు సిఐ సత్యనారాయణ, కలువాయి ఎస్ఐ కె.సుమన్, సంబందిత పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించవద్దు : జిల్లా ప్రత్యేకాధికారి

మనుబోలు మార్చి 11 ప్రభాతవార్త మనుబోలు మండలంలో వరి కోత దశకు వచ్చివున్నందున రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించవద్దని జిల్లా ఉద్యానవన ప్రత్యేకాధికారి ఎంవి సుబ్బారెడ్డి పేర్కున్నారు. మంగళవారం ఆయన మనుబోలు ఎండిఓ కార్యాలయానికి విచ్చేసి మీడియాతో మాట్లాడుతు మనుబోలు మండలంలో 15 వేల ఎకరాలు వరిసాగు చేస్తున్నారని తెలిపారు.వరి కోతలు ప్రారంభం అయినందున మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిచామని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 19720 రూపాయాలు ధాన్యం మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించందని అంతకు తగ్గించి విక్రయించ వద్దని సూచించారు,మిల్లర్లు వద్ద సమస్యలను పరిష్కరించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి రైతు భరసో కేంద్రాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.గోతాలుతోపాటు హమాలీ చార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. ఎట్టి పరిస్థితులలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ జలజాక్షి, ఏవో జహీర్‌భాషా, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

ఉదయగిరి,మార్చి 11, ప్రభాతవార్త : మార్చి 14న పిఠాపురంలో జరగబోవు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాల్సిందిగా జనసేన జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర పిలుపునిచ్చారు. ఉదయగిరిలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ప్లీనరీ సమావేశం కనుక ఉదయగిరి నియోజకవర్గంలోని జనసైనికులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ అధిక సంఖ్యలో తరలి వెళ్లి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పంచాయతీ కార్యదర్శుల పని భారాన్ని తగ్గించండి

వింజమూరు, మార్చి 11, ప్రభాతవార్త : పంచాయతీ రాజ్ వ్యవస్థలో గ్రామ స్థాయిలో పరిపాలనలో పంచాయతీ కార్యదర్శి పాత్ర కీలకమైందని అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ సర్వేలతో పని భారం అధికమవుతుందని పని భారాన్ని తగ్గించాలని వింజమూరు మండల పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంఎ డీఓకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీలలో ప్రజలు ప్రాథమిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్య నిర్వహణ రోడ్లు, మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామ స్థాయిలో జనన మరణ, వివాహాలు నమోదు పరుటపై ఆస్తి విలువ దృవీకరణ పత్రాలు, ఇతర పనులతో పాటు కాలానుగుణంగా పంచాయతీ సమావేశాలు గ్రామ సభలు నిర్వహణ పంచాయతీ ఆదాయ వనరులు సమీకరించి పన్నులు విధింపు వసూళ్లతో పాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులను సమన్వయం పరుచుకుని గ్రామ స్థాయిలో నిరంతరం పాలన సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించుకుంటూ ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారులకు వారిధిగా ఉండి గ్రామ స్థాయి పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఉద్యోగి పంచాయతీ కార్యదర్శులు అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వివిధ సర్వేల పేరుతో కార్యదర్శి ,వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీర్ అసిస్టెంట్ మహిళా పోలీసు వంటి అతి తక్కువ మంది సిబ్బందితో పని చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టే సర్వేలలో సచివాలయ సిబ్బంది పాత్ర కొద్దిమందికే ఉండడం మిగిలిన రెవెన్యూ అగ్రికల్చర్ మెడికల్ వెటర్నరీ సర్వే డిపార్టుమెంట్ శాఖలు తమ మాతృ శాఖకు సంబంధించి పని ఒత్తిడి ఉంది అనే సాకుతో ఏ విధమైన సర్వేలో పాల్గొనకపోవడంతో కొద్ది మంది సిబ్బందికే పని భారం పడుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు తమ బాధను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ సర్వేలతో తమ శాఖలకు సంబంధించి అందరూ పాల్గొనే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాజీ డీఎంసీ చైర్మన్ ను మాట్లాడే అర్హత నీకు లేదు

విడవలూరు, కొడవలూరు, మార్చి 11, ప్రభాతవార్త: కోవూరు నియోజకవర్గంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకు పోతున్న వ్యక్తి ఎవరంటే ఒక డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావుకి దక్కిందని యలాయపాలెం వైసిపి నాయకులు తాడిపత్తి భాస్కర్ ఆరోపించారు. ఈ సందర్భంగా రాజుపాలెం వి సి ఆర్ వసతి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వాళ్ళ మాట్లాడుతూ వి సి ఆర్ ను విమర్శించే స్థాయి ఈ మండలంలో ఎవరికి లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపల్లి ఉదయ భాస్కర్, పేనాటి శ్రీకాంత్, వీరి సురేష్, మాణిక్యరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా నిలుస్తాం

వరికుంటపాడు, మార్చి 11, ప్రభాతవార్త : వివేకానంద కేంద్ర- కన్యాకుమారి భారతీయ సాంస్కృతిక, యోగ అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన యానాదుల గ్రామ పెద్దల సదస్సును నర్రవాడ వెంగమాంబ ఆలయ సమీపంలో మేకపాటి మాల్యాద్రి నాయుడు, పావులూరి వెంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు జయ భారతి హాస్పిటల్ జనరల్ మేనేజర్ ప్రసాద్, వివేకానంద కేంద్ర కన్యాకుమారి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి నాయుడులు పాల్గొని గిరిజనులకు అండగా నిలుస్తామని తెలిపారు. నర్రవాడ గ్రామంలో ఉన్న గిరిజనులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు, విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాయపాలెం సీతా రామాంజనేయ ఆశ్రమం లక్ష్మయ్య స్వామి, ఆంధ్ర యానాది అభివృద్ధి సంస్థ శ్రీనివాసులు, వికే ఐక్యం, భువనేశ్వర్ ఇన్‌ఛార్జీ లక్ష్మీ నారాయణ లతో పాటు వింజమూరుకు చెందిన విజయలక్ష్మీలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గిరిజనులు, గిరిజన పెద్దలు హాజరయ్యారు.

యువత పోరుకు తరలిరండి

వింజమూరు, మార్చి 11, ప్రభాతవార్త : రాష్ట్రంలో యువత నిరుద్యోగులను మోసం చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు నెల్లూరులో జరిగే యువత పోరుకు మండలంలోని యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల పార్టీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రేవునూరి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థులు యువతను నిలువునా మోసగించిన టీడీపీ కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నిరుద్యోగులు, యువత పెద్ద ఎత్తున నెల్లూరులోని కలెక్టరేట్ కార్యక్రమంలో పాల్గొని ఫీజు రియింబర్స్‌మెంట్స్, నిరుద్యోగ భృతి, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు వైఎస్సార్‌సీపీ తరుపున పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి ఎన్నికల హామీలు పరిష్కారం అయ్యేందుకు పోరాడాలన్నారు. అనంతరం యువత పోరు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్నప్పటికి ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.4600 కోట్లు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. జగనన్న పిలుపు మేరకు విద్యార్థులు నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ వైసీపీ ఆధ్వర్యంలో జరిగే యువత పోరు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని చంద్రబాబు సర్కారుపై నిరసనగలం ఎత్తాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరుద్యోగులు కలిసి వచ్చి యువత పోరులో పాల్గొన్నాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, జిల్లా వైసీపీ కార్యదర్శి గణపం రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దేగ వంశీ, మాజీ సొసైటీ చైర్మన్ మద్దూరు చిన్ని కృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, సూరం వినోద్ రెడ్డి, మద్దూరి బాలకృష్ణారెడ్డి, కాటం రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దేగ వంశీ, వయ్యపురెడ్డి విజయకృష్ణారెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి, రామిరెడ్డి, కాటం మోహన్‌రెడ్డి, పి.రాజేంద్ర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమం

వింజమూరు, మార్చి 11, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ భీ పడాయి భీ పై శిక్షణకార్యక్రమాన్ని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ పద్మజా కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం 2023 మే 10వ తేదీన ప్రారంభ మైందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికా హారం అందించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం కోసం మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త శక్తి సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. బాల్య సంరక్షణ, విద్య అంగన్‌వాడీ కేంద్రాలలో అనుసరించాల్సిన పద్ధతులపై కార్యకర్తలకు శిక్షణ జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను అభ్యసన కేంద్రంగా మార్చడానికి పిల్లల్లో శారీరక మానసిక సాంఘిక గణిత, కళాత్మక అభివృద్ధిని తీసుకురావడానికి ఆట ఆధారిత విద్యను అందించడంలో కార్యకర్తలలో నైపుణ్యాన్ని పెంపొందించడంతో ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటి వరకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు అభివృద్ధిపై అధిక దృష్టి సారించినప్పటికి ఇక ముందు మూడు సంవత్సరాల లోపు ఉన్న వారి అభివృద్ధిని సాధించడంలో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, దివ్యాంగుల పిల్లలను త్వరగా గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు, సలహాలను అందించడం ద్వారా దివ్యాంగుల పిల్లలను కూడా సాధారణ పిల్లల వర్గంలోకి తీసుకురావాలని, అందుకోసం ప్రత్యేక కృషి చేయాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 50.732 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రావూరు), మార్చి11ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయానికి 50.732 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 885 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 110 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 160 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1155 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

ఆదూరుపల్లిలో పోలం పిలుస్తోంది

ఆదూరుపల్లి(రావూరు), మార్చి11ప్రభాతవార్త : మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో మంగళ వారం పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా వ్యవసాయాధికారి సోమసుంధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధాన్యం కోనుగోలు కేంద్రాలలో వారి పంటకు సంబందించిన వివరాలను నమోదు చేసుకోని పంట పండిన తరువాత ధాన్యం కోనుగోలు కేంద్రాలలో వారి పంటను అమ్ముకోని గిట్టుబాటు ధర పోందాలని సూచించారు. తద్వారా దళారులు లేకుండా రైతులు నేరుగా కోనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకోవచ్చని తెలిపారు.అనంతరం కంభాలపల్లి గ్రామంలో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి ధాన్యం కోనుగోలు కేంద్రాల అవస్యకతను వివరించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు

చేజర్ల మార్చి 11 ప్రభాతవార్త: చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి .రమేష్ బాబు హాజరయ్యారు. అనంతరం ఈ శిక్షణా తరగతులు మూడు రోజులు పాటు జరగనున్నాయని పోషణ భీ పడాయి భీ అనే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు ఆటలు పాటలతో విద్యను అభ్యసించే విధానంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సిహెచ్ రేఖ రమాదేవి అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిండికేట్ మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

ఇందుకూరుపేట, మార్చి 11, ప్రభాతవార్త : ఇటీవల దినపత్రికల నందు మండలంలోని లిక్కర్ షాపు యజమానులు సిండికేట్ అయ్యి అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారని జరుగుతుందని, సదరు పత్రిక ప్రచురణలో జరిగిన వాస్తవాలను పరిశీలించాలని ఇందుకూరుపేట బీజేపీ మండల ప్రెసిడెంట్ కైలాసం శ్రీనివాసులురెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సహాయ కమీషనర్ శాఖ వారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖకు సంబంధించి ఎన్ని లిక్కర్ షాపులు మంజూరు కాబడి ఉన్నాయి. మంజూరు కాబడిన లిక్కర్ షాపుల వారికి బెల్టు షాపులు నిర్వహించుటకు తమకు ఏమైనా అనుమతులు మంజూరు చేసి ఉన్నారా, అనుమతి లేనటువంటి షాపులకు, అధిక ధరలకు మద్యం అమ్మకాలు సాగిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలపాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ అనధికార సిండికేట్‌ల మద్యం అమ్మకాల వల్ల కూటమి ప్రభుత్వం అప్రతిష్ట పాలవడమే కాకుండా ఇలాంటి చర్యల వల్ల కూటమి ప్రభుత్వానికి, నియోజకవర్గ శాసనసభ్యులకు చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

12న జరగబోయే యువత పోరు జయప్రదం చేయండి

ఉదయగిరి, మార్చి 11, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 12న బుధవారం ఉదయం 10గంటల కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తూ ఫీజు రియింబర్స్ మెంట్, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించకపోగా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా విషయంలో అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా యువత పోరు కార్యక్రమం నెల్లూరు నగరంలో గల వీఆర్‌సీ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజ కవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనడంతో పాటు ఫీజు రియింబర్స్‌మెంట్‌కి అర్హత ఉన్న విద్యార్థులు (డిగ్రీ, ఫీజీ, ఇంజనీరింగ్, నర్సింగ్ ఇతరములు) తల్లిదండ్రులని ధర్నా కార్యక్రమానికి తీసుకువచ్చి విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు.

స్మశాన వాటిక ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలి

ఇందుకూరుపేట, మార్చి 11, ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామంలోని యానాది దిబ్బ గిరిజనుల స్మశాన వాటికను నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని స్థానిక గిరిజనుల ఆరోపణ.. స్థానిక గిరిజనులు తెలిపిన వివరాలను మేరకు ఇలా ఉన్నాయి. సర్వే నెంబరు 394-0, 394 -2ఏ1, 394-2ఏ8, 280 సెంట్లు భూమిని కోర్టులో విధులు నిర్వహిస్తున్న చనుమూరు వెంకటేశ్వర్లు తన తల్లి చనుమూరు మస్తానమ్మ పేరు మీద ఎక్కించుకొని దాంట్లోనే మా తాత ముత్తాల నుంచి వస్తున్న 50 సెంట్లు స్మశాన స్థలాన్ని కూడా ఆక్రమించారని స్థానిక గిరిజనులు ఆరోపించారు. తన సమీప బంధువు ఓ రెవెన్యూ అధికారి సాయంతో 2018లో రికార్డులు తారుమారు చేసి నకిలీ పత్రాలను సృష్టించి స్మశాన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 40 ఏళ్లుగా ఉన్న గిరిజనుల స్మశాన వాటికను అన్యాక్రాంతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ క్రమంలో మూడు సర్వే నెంబర్లలో ఉన్న స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన మండల సర్వేయర్ హరినాథ్‌ను స్తానిక గిరిజనులు అడ్డుకున్నారు.

జనసేనపార్టీ ఆవిర్భావ సభకు వేలాదిగా తరలిరావాలి
జనసేన పార్టీ సీనియర్‌నేత ఎంవి.సిద్ధు

కావలి, మార్చి11 ప్రభాతవార్త : పీఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగుతున్న జనసేనపార్టీ ఆవిర్భావసభకు వేలాదిగా తరలిరా వాలని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్‌నేత ఎంవి.సిద్ధు పిలుపు నిచ్చారు. మంగళవారం కావలి ఓవర్‌బ్రిడ్జి సెంటర్‌లో జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడారు. ఈ నెల 14వ తేది ఛలో పీఠాపురం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జనసేనపార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ టిట్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ పిలుపుమేరకు పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. దశాబ్దకాలంలో ఎన్నోపోరాటాలు, ఒడిదుడుకుల తర్వాత అధికారభాగస్వామ్యంతో జనసేనపార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పీఠాపురంకు వచ్చే కార్యకర్తలకు ఉచితంగా బస్సులు, భోజనాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. జనసేనపార్టీ నాయకులు, వీరమహిళలు తరలిరావాలన్నారు. ఈ నెల 13వ తేదీ కావలి ఓవర్‌బ్రిడ్జి సెంటర్‌నుంచి పీఠాపురానికి బస్సులు బయలుదేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు తిరుపతిస్వామి, బోగోలు మండల ప్రధానకార్యదర్శి చంటి, జనసేన నాయకులు చేవూరు నాయబ్, ఉదయ్, మనోజ్, హరీష్, ప్రవీణ్, సాయి, మల్లికార్జున, జయరాం, బ్రహ్మయ్య, రఘు, సురేష్, జనసేనార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి హామీపై సామాజిక గ్రామసభలు

ఉదయగిరి, మార్చి 11, ప్రభాతవార్త : ఉదయగిరి మండలంలో 17వ విడత ఉపాధి హామీ పనులపై నేటి నుంచి 17వ తేదీ వరకు సామాజిక తనిఖీలు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో శ్రీనివాసులు తెలిపారు. 11న పుల్లాయపల్లి, జి.అయ్యవారిపల్లి, జి.చెరువుపల్లి 12న ఆర్లపడియ, శకునాలపల్లి, నేలటూరు, 13న కృష్ణంపల్లి, గన్నేపల్లి, 14న జి.చెర్లోపల్లి, 16న ఉదయగిరి, కొండయ్యపాలెం, బండగానిపల్లి, 17న దాసరపల్లి, తిరుమలాపురం, అప్ప సముద్రం, గండిపాలెం, వెంగళరావు నగర్లో జరుగుతాయన్నారు.

పనిభారం తగ్గించాలంటు ఎంపిడిఒకి సెక్రటరీల వినతి

బుచ్చి మార్చి 11ప్రభాతవార్త : సర్వేలపేరుతో పంచాయితీ కార్యదర్శులపై అధిక పని భారాన్ని ప్రభుత్వం మోపుతుందని బుచ్చి ండ్లిపాళెం మండల పంచాయితీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేల పేరుతో పంచాయితీ కార్యదర్శులు పనిభారంపై పంచాయితీ కార్యదర్శులు మంగళవారం ఎంపిడిఒ శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. పంచాయితీ కార్యదర్శులు ఇంటిపన్నులు, కుళాయి పన్నులు, లైసెన్స్ పనులు ఉండగా సర్వేలపేరుతో అధిక భారం మెపుతున్నారని పని భారం తగ్గించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వంవచ్చాక పేదప్రజలకు చేసిందేమీలేదు..!

ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే అధికారంలోకి బిజెపి..!! మాజీ ఎంపి చింతా మోహన్

కావలి, మార్చి11 ప్రభాతవార్త : భారతదేశంలో బిజెపి ప్రభుత్వంవచ్చాక పేదప్రజలకు చేసిందేమీలేదని, ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే ఈ దేశంలో బిజెపి చలామణి అవుతుందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి చింతామోహన్ సంచలనవ్యాఖ్యలు చేశారు. కావలి పట్టణం రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాలలో పేదప్రజలకు చేసిందేమీలేదన్నారు. 10వేల డ్రస్సులు కుట్టించుకుని నాలుగుపూట్ల బట్టలుమారుస్తూ చలామణి అవుతున్నారన్నారు. ఆయన బట్టల ఖరీదు 100కోట్ల రూపాయలు అవుతుందన్నారు. అది ప్రజల సొమ్ముఅని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నపుడు పేదప్రజలకోసం ఎన్నో సంస్కరణలు తెచ్చిందన్నారు. ఉపాధిహామీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు, ఓబిసి రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనన్నారు. అలానే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పార్టీపట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న జెమిలి ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల్లో అధికారం చేపడుతుందన్నారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షహోదా అడగడంలో తప్పులేదని ఆయన తండ్రి రాజశేఖర్‌రెడ్డిపేరును అడ్డంపెట్టుకుని వేలకోట్లు సంపాదించారని తెలిపారు. గత 5 సంవత్సరాలలోకూడా డబ్బే సంపాదనే ధ్యేయంగా జగన్‌రెడ్డి పనిచేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను మూసివేసి ఆ నిధులను దుర్వినియోగం చేసిన ఘనతకూడా జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మితిమీరిన హామీలిచ్చి అమలుపరచలేక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మందుబాబుల డబ్బులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక విమానాల్లో విహరిస్తూ ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఆయన ఇచ్చిన హామీలకు మహిళలు ఉచితబస్సుకోసం ఎదురుచూస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. అలాగే, అమరావతి రాజధానికి 60వేలకోట్లరూపాయలు ఖర్చుపెడతామని చెప్పడం ఏమిటన్నారు. మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. జిల్లాలకు కూడా అభివృద్ధిని వికేంద్రీకరించాలని ఆయన కోరారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను కూడా ఆ నాడు కాంగ్రెస్‌ప్రభుత్వం తీసుకువచ్చి ప్రయోజనాలు కల్పిస్తే నేడు ఎస్సీ, ఎస్టీ స్కాలర్‌షిప్‌లు అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేపరిస్థితి లేదన్నారు. దీంతో ఆయా వర్గాలు నానా యాతనలు పడుతున్నాయన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో డబ్బుసంచులు ఉన్నవారికే ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారన్నారు. తద్వారా వారు గెలిచిన తర్వాత తిరిగి డబ్బులు సంపాదించుకునేందుకే ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. ప్రజాసేవను విస్మరిస్తున్నారన్నారు. ప్రజలకు సేవచేసే వ్యక్తులు దూరం అవుతున్న పరిస్థితికూడా ఉందన్నారు. ఈ మార్పును రాజకీయపార్టీలు గమనించాలని మాజీ ఎంపి చింతామోహన్ తెలిపారు.

విద్యార్థి దశలోనే రక్తదానంపై అవగాహన కలిగిఉండాలి
రెడ్‌క్రాస్ వైద్యాధికారిణి డాక్టర్ రమ్య

కావలి, మార్చి11 ప్రభాతవార్త : విద్యార్థి దశలోనే ప్రాణాధారమైన రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని రెడ్‌క్రాస్ వైద్యాధికారిణి డాక్టర్ రమ్య తెలిపారు. మంగళవారం కావలి పట్టణం జిల్లాపరి

మరణాలు నివారించాలంటే వైద్యపరీక్షలు చేయించుకోవాలి

కావలిరూరల్, మార్చి11 ప్రభాతవార్త మాతృమరణాలు, శిశుమరణాలు నివారించాలంటే క్రమంతప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంవైద్యాధికారిణి డాక్టర్ పి.ప్రతిమ తెలియచేశారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకంలో భాగంగా మంగళవారం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నందు గర్భవతులకు, బాలింతలకు వైద్యాధికారులు డాక్టర్ పి.ప్రతిమ, డాక్టర్ లక్ష్మిమాధురి వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగింది. డాక్టర్ పి.ప్రతిమ మాట్లాడారు. క్రమంతప్ప కుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని మాతృమరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈ పథకం యొక్క ఉద్దేశమని తల్లి,బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కె.తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డిలు మాట్లాడారు. మూఢనమ్మకాలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని కోరారు. లింగవివక్షత ఉండరాదని అవగాహన కల్పించారు. తదుపరి డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పాలిక్ సిరప్‌లు పంపిణి చేయడం జరిగింది. పిహెచ్‌యన్ శోభారాణి, సూపర్‌వైజర్ శాంతమ్మ, ఎఎన్‌ఎమ్‌లు, గర్భవతులు, బాలింతలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త : కోవూరు ఆర్‌అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలోనికోవూరు, బుచ్చి మండ లాలకు సంబంధించి 8 సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులుకు గానూ నిధులు మంజూరు అయ్యాయని ఆర్‌అండ్‌బీ డీఈ వేణుగోపాల్ అన్నారు. కోవూరులోని ఆర్‌అండ్‌బీ డీఈ కార్యాలయంలో మంగళవారం ఆయన రెండు మండలాలకు సంబంధించిన ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ఈ పనులు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మొత్తం 1.30 కోట్ల వ్యయంతో ఈ పనులు మంజూరు అయ్యాయని, టెండర్లు కూడా పూర్తయి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఇనమడుగు, వేగూరుకు సంబంధించి 40 లక్షలతో తారు రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఈ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పురిణి, అన్నారెడ్డిపాలెంకు సంబంధించి 2.5 కోట్ల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కోవూరు ఆర్‌అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలో రోడ్ల మరమ్మతులు 99శాతం పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనేలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు చంద్రశేఖర్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

కొనుగోలుదారులు కాటా వేయించి తీసుకోవాలి

కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త : నెల్లూరు సబ్ డివిజన్ పరిధిలో అన్ని ఎండీయూ వాహనాలు సకాలంలో లీగల్ మెట్రాలజీ ద్వారా తూకాలు పరిశీలించి దానికి సంబంధించిన లీగల్ మెట్రాలజీ స్టాంప్ వేసుకోవాలని లీగల్ మెట్రాలజీ సీఐ ఎస్‌కే రియాజ్ అహ్మద్ అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయంలో ఎండీయూ వా హనాలకు సంబంధించి రేషన్ బియ్యం కాటాలు పరిశీలించి వాటికి సీల్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా అన్ని వాహనాలను పరిశీలించి లీగల్ మెట్రాలజీ ద్వారా సీల్ వేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో కోవూరు, బుచ్చి ప్రాంతాల్లో బియ్యం అమ్మే దుకాణదారులు 25 కేజీలకు గానూ బస్తాల్లో 23 లేదా 24 కేజీలు మాత్రమే ఉంటున్నాయన్నారు. అటువంటి షాపులు తనిఖీ చేసి 60 లక్షల మేర ఆయా షాపుల నుంచి కాంపౌండ్ ఫీజు కట్టించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని 25 కేజీల బియ్యం బస్తా తీసుకునే కొనుగోలుదారులు తప్పనిసరిగా దానిని కాటా వేయించి తీసుకోవాలన్నారు. అటువంటి షాపులను మరలా ఆకస్మిక తనిఖీలు చేపట్టి మరలా అదే ప్రక్రియ వారు చేపడితే అటువంటి షాపులపై భారీ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఉన్నారు.

వసతి గృహంలో పనులు పరిశీలించిన ఏఈ

కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త : కోవూరు సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయం లో ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా మంజూరైన పను లకు సంబంధించి మంగళవారం ఆ శాఖ ఏఈ చంద్రశేఖర్ నిశిత పరిశీలన చేపట్టారు. ప్రధా నంగా ఈ వసతి గృహాల్లో ప్రభుత్వం సూచిం చిన మేరకు ఏయే పనులు చేపట్టాలని ఈ సం దర్భంగా ఆయన నిశిత పరిశీలన చేపట్టారు. ప్ర ధానంగా విద్యార్థులకు సంబంధించి తాగునీరు , విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయాల కల్పన ఉండాలన్నారు. ఈ సందర్భంగా చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య, ఏఈకి పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు నాగరాజు, పద్మ, సుప్రజ, తదితరులు ఉన్నారు.

నూతన పింఛన్లు మంజూరు చేయాలి : సీపీఎం పార్టీ వినతి

కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సచివాలయం వద్ద మంగళవారం సీపీఎం పార్టీ కొత్త పింఛన్‌ల విషయమై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దబ్బయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు ఇస్తామని వాగ్దానం చేసి గద్దెనెక్కి 10 నెలలు కావ స్తున్నా ఇంతరవకు పెన్షన్లు మంజూరు కాలేదన్నారు. పెన్నానది పక్కనే ఉన్న పోతిరెడ్డిపాలెం తిప్ప వద్ద గిరి జన కాలనీలో మంచినీటి ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. కోవూరు పంచాయతీలో కూడా పలు ప్రాం తాల్లో మంచినీటి కొరత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామంలో రేషన్ బియ్యం బండి ద్వారా అనిఆ్న ప్రాంతాలకు బియ్యం అందించడం లేదని ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సీపీఎం పార్టీ గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, అఫ్రోజ్, అహ్మద్, మణివర్మ, సురేష్, రమణయ్య, విజయమ్మ, నరసయ్య, తదితరులు ఉన్నారు.

పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త : కోవూరు లోని ఏఎస్‌డబ్ల్యూ పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమాధికారులు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నూరుశాతం ఫలితాలే ధ్యేయంగా కృషి చేయాలని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్యఅన్నారు.కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో మంగళవారం ఏఎస్‌డబ్ల్యూ పరిధిలో ఉన్న సంక్షేమ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలకు ఐదు మాత్రమే గడువు ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి సంక్షేమాధికారి విద్యార్థుల యొక్క ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వసతి గృహంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం వసతి గృహాల్లో ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా మరమ్మతుల పనులు చేపడుతున్నారని, వీటిపై ప్రతి సంక్షేమాధికారి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారి వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో సంక్షేమాధికారులు వెంకటయ్య, నాగరాజు, పద్మ, సుప్రజ, జ్యోతిరాణి, నాగలక్ష్మి, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్, తదితరులు ఉన్నారు.

అసెంబ్లీ సాక్షిగా సోమిరెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలే

: మాజీ మంత్రి కాకాని

నెల్లూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త సోమవారం అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చేసిన కామెంట్స్ పై మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైసిపిపార్టీ అధ్యక్షులు కాకాని కొవర్ధన్ రెడ్డి ఫైర్ అయ్యారు. పవిత్రమైన అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి అబద్దాలు చెప్పాడంటూ ఆరోపించారు. తన పై 18 అక్రమ కేసులు పెట్టినట్లు సోమిరెడ్డి అసెంబ్లీలో చెప్పారు. దాన్ని నిరూపించాలన్నారు. 18 కేసుల జాబితాను అసెంబ్లీలో చదివే దమ్ము ఆయనకు ఉందా అని ప్రశ్నించారు. రాత్రంతా సోమిరెడ్డిని స్టేషన్‌లో ఉంచినట్టు నిరూపించాలని అన్నారు. పొలాన్ని ఆక్రమించిన కేసులో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు కేసు పెట్టారు. రాజకీయాల్లోకి వచ్చి కోట్లు సంపాదించిన చరిత్ర సోమిరెడ్డిది అని విమర్శించారు. రస్తుం మైన్‌లో వాటా ఇవ్వలేదని సోమిరెడ్డి దీక్ష చేశారు. తప్ప, అక్రమాలు జరిగాయాని కాదు మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంతకాన్ని ఫోర్జరీచేసింది సోమిరెడ్డి అనుచరులే గ్రావెల్ దోచుకున్న వారే గతఎన్నికల్లో సోమిరెడ్డికి డబ్బులు ఇచ్చారు మేము ఫోర్జరీ చేస్తే, మాహయాంలో కేసుఎలా పెడతాం ఆర్‌డిఒ సంతకాన్ని సోమిరెడ్డి కొదుకు ఫోర్జరీ చేశారు. ఆ కేసును తొక్కిపెట్టారు. సిలికావ్యాపారంలో లాభాల కోసం లోకేష్ మీద, ప్రభుత్వం మీద తప్పుడు వార్తలు రాయించిన చరిత్ర అని చెప్పారు.

అక్రమ మైనింగ్ దందాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టించినా చర్యలు లేవు

- అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ముత్తుకూరు, మార్చి11, ప్రభాతవార్త వైసీపీ ప్రభుత్వ హయాంలో హోం శాఖ తాడేపల్లి, యల్లహంక ప్యాలెస్‌లలో,లోటస్ పాండ్‌లో ఉండిపోయింది. పోలీసు చట్టాలు వైసీపీ నాయకుల కాళ్ల కింద నలిగిపోయారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్ ల హక్కులు, అధికారాలు నిర్వీర్యమైపోయాయన్నారు. ఐదేళ్లలో జరిగిన అనేక దారుణాలను కళ్లారా చూశామన్నారు. నాపైనా 18 అక్రమ కేసులు బనాయించారు. రేయింబవళ్లు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టారు. ఎన్నో అనుభ వించాం, రాజకీయాల్లో అనేక ఆస్తులు పోగొట్టుకున్న నేను నా సొంత పొలం 2.30 ఎకరాలు అమ్ముకుంటే, దానిపైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టి స్టేషన్‌లో కూర్చోబెట్టారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్ కు డిసెంబర్ 2వ తేదీ, 16వ తేదీ వెళ్లాను సుమారు 14 భారీ ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు అక్రమ మైనింగ్ చేస్తున్నాయన్నారు. అక్రమ మైనింగ్ లో భాగంగా చేస్తున్న బ్లాస్టింగులతో ఇళ్లన్నీ కదిలిపోయి తాము పడుతున్న కష్టాలను చెప్పి స్థానిక గిరిజనులు బోరుమన్నారు. డిసెంబర్ 16వ తేదీన అదే మైన్ లో సత్యాగ్రహ దీక్ష చేపట్టానన్నారు. జరుగుతున్న దారుణాలను కళ్లారా చూశానన్నారు. అక్కడి నుంచే ప్రధాన మంత్రికి, కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి, మైనింగ్ సెక్రటరీకి ఫిర్యాదులు పంపాను జనవరి 1న స్టేట్ మైనింగ్ సెక్రటరీ అధికారి ద్వివేది స్పందించి మైనింగ్ ఆపారు. నేను సత్యాగ్రహ దీక్షలో ఉన్నప్పుడు నాపైకి రెండు బస్సుల్లో హిజ్రాలను, మరో రెండు బస్సుల్లో రౌడీలను పంపారన్నారు. మొత్తంగా నాలుగైదు వందల మంది హిజ్రాలు, రౌడీలను నాపైకి ఉసిగొల్పారు. పోలీసులు కూడా వారికే సపోర్టుగా నిలిచారు. ముందు హిజ్రాలను పంపి వెనక పోలీసులు వచ్చారు. అడవిలో నేను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష శిబరాన్ని తొలగించమని పోలీసులు బలవంతం చేశారు. అప్పటికే అక్కడ నాలుగైదువందల మంది నాకు సంఘీభావంగా ఉండటంతో భయపడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రుస్తుం మైన్ లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను గుర్తించామన్నారు. మీడియాకు కూడా చూపించామని ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, రాష్ట్రంలో సీఎస్, డీజీపీతో పాటు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు పంపామన్నారు.ఒక్కరు కూడా స్పందించి చర్యలు తీసుకోలేదు. ప్రమాదకర పేలుడు పదార్థాలపై చర్యలు తీసుకోవాలని విశాఖలోని మైన్ సేఫ్ట్ అధికారి స్పందించి జిల్లా అధికారులకు సిఫార్సు చేసినా అప్పటి కలెక్టర్, ఎస్పీ పట్టించుకోలేదు. నన్ను అర్ధరాత్రి బలవంతంగా అక్కడి నుంచి లిఫ్ట్ చేశారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే మైన్‌లోని క్వార్ట్జ్ నిల్వలను తరలించేశారు. అక్రమ మైనింగ్ పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే తానేం చేయలేనని ఆయన చేతులెత్తేశారు. ఆ అధికారి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా ఉన్నారన్నారు. రుస్తుం మైన్‌లో అక్రమంగా వెలికితీసిన క్వార్ట్జ్‌ను టన్ను రూ.35 వేలకు అమ్ముకుని వందల కోట్లు దోచేశారు. సర్వేపల్లి నియోజకవర్గానికి ఆ రోజు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి మంత్రి కూడా ఆయన సొంత మండలమే గాక సొంతూరుకు దగ్గరలోనే ఈ దందా జరిగింది. సొంత చిన్నాయన్ని గొడ్డలితో నరికి చంపి గుండెపోటని చెప్పిన వ్యక్తి నారాసుర రక్తచరిత్ర అంటూ సొంత పత్రికలో వార్తలు రాసుకున్నారు. అప్పట్లో ప్రజలు వాటిని నమ్మి అధికారాన్ని ఇచ్చారు. తిరుమల వెంకటేశ్వర స్వామికి చెందిన పింక్ డైమండ్ నారా చంద్రబాబు నాయుడి దొడ్లో ఉందని మాట్లాడారు. మా నాయకుడు సాఫ్ట్ కాబట్టి సరిపోయింది. లేదంటే ఆ రోజే ఒక పోలీసు అధికారిని పంపించి ఆ డైమండ్ ఉందని చెప్పిన పెద్దమనిషిని కాలర్ పట్టుకుని తీసుకువచ్చి ఎక్కడ ఉందో చూపించమని చెప్పాల్సింది. చివరకు శ్రీవారికి పింక్ డైమండ్ అనేదే లేదని వారి ఇలాఖాలో పనిచేసిన ధర్మారెడ్డే చెప్పుకొచ్చారు. సొంత చిన్నాయన్ని చంపి ఆయన బిడ్డను సుప్రీం కోర్టు వరకు తిరిగే పరిస్థితి తెచ్చారు ఇద్దరు చెల్లెల్లుఉంటే.. ఇద్దరూ తమకు న్యాయంచేయాలని, అన్న నుంచి రక్షణ కల్పించాలని పోరాడటం చూశామన్నారు. సొంత చెల్లెల్ల పరిస్థితే అలా ఉంటే ఆ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు రక్షణ లభిస్తుందని ఎలా ఊహించగలమన్నారు. మా నియోజకవర్గం సర్వేపల్లిలో ఒక ఎస్సై దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేశాడు. ఆ ఘటనపై జాతీయ స్థాయిలో పోరాడి ఎస్సీ కమిషన్ వచ్చేలా చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచామన్నారు. నారాయణ భార్య ప్రభుత్వ ఉద్యోగం చేస్తోంది. కావలిలో మరో దళిత సోదరుడు కరుణాకర్ వైసీపీ నేతల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నాడు.ఆఘటనను కూడా ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేశారు.కరుణాకర్ కుటుంబసభ్యులను పరామర్శించేందుకు మా యువ నాయకుడు నారా లోకేష్ బాబు వచ్చిన సమయంలో రోడ్డుపై నడిచామని మా అందరిపై కేసులు బనాయించారు. అమరావతి రైతులు తిరుపతికి పాదయాత్రగా వెళ్లే సమయంలో పొదలకూరులో రోడ్డు పక్కన ఓ ఖాళీ స్థలంలో భోజనాలు ఏర్పాటు చేశారు. పోలీసులు వచ్చి అక్కడ వేసిన పందిర్లను తొలగిస్తే నడిరోడ్డుపై అక్కచెల్లెళ్లు భోజనం చేయాల్సి వచ్చిందిఇలాంటి దుర్మార్గాలెన్నో ఆ ఐదేళ్లు చూశాంసర్వేపల్లి రిజర్వాయర్ లో భారీ ఎత్తున గ్రావెల్ ను అక్రమంగా కొల్లగొట్టారు. గ్రావెల్ గుంతలను కొలతలు వేసేందుకు వెళ్లిన మా వాళ్లపై దాడి చేయడంతో పాటు రౌడీషీట్లు ఓపెన్ చేయించారు.

ఈ అక్రమ దందాకు సంబంధించి ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరిస్తే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరుతో ఫోర్జరీ సంతకాలు చేసి గ్రావెల్ తరలించినట్లు వెలుగులోకి వచ్చింది. ఉదయగిరి నారాయణను హతమార్చిన ఎస్సై కరిముల్లా వెంకటాచలం మండలంలో ఇద్దరు అమాయకులను బలితీసుకున్నాడు. కోవిడ్ సమయంలో ఉస్మాన్(22) పొలంలో చెట్టు కింద స్నేహితులతో ఉండగా ఎస్సై కరిముల్లా వెళ్లి చావబాదాడు. ఆ దెబ్బలతో ఇంటికెళ్లి కుప్పకూలి శవమైపోయాడు షాజహాన్ అనే కుర్రాడు కూడా కరిముల్లా చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. అదే కరిముల్లా ఇటీవల వెంకటాచలం స్టేషన్‌లో సీజ్ చేసిన బంగారు ఆభరణాలను మాయం చేసిన కేసులో సస్పెండ్‌అయ్యాడు. ముగ్గురు ప్రాణాలనుబలి తీసుకోవడంతో పాటు మరో గిరిజన యువకుడు మతిస్థిమితం కోల్పోవడానికి కారణమైన ఎస్సైపై సీఐడీ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అమాయకులైన గిరిజనుల భూములను ఫ్రీహోల్డ్ పేరుతో వైసీపీ పెద్దమనుషులు కాజేశారు. వాటిని అమ్మేసి సొమ్ము చేసుకున్నారు మా నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామంలో 6 ఎకరాలకు పైగా భూములను ఎకరా రూ.35 లక్షల చొప్పున అమ్మేసుకున్నారు. అత్యంత అమాయకులు,నిరక్షరాస్యు లైనగిరిజనులకు న్యాయం చేయడంతో పాటు వారికి రక్షణ కల్పిం చాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంద న్నారు.

19, 22, 31, 35వ డివిజన్‌లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నెల్లూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా నగర కార్పోరేషన్ పరిధిలో 26 డివిజన్లకు సంబంధించినవని, వీటి అంచనా విలువ సుమారు 40 కోట్ల రూపాయలని, తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26 డివిజన్లలో 18 గ్రామాలతో కలిపి 191 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలపడమే లక్ష్యంగా రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొని, ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులు చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువనాయకుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. అక్షరాల 60 రోజుల్లో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులు పూర్తిచేసి, మే 20వ తేదీన ప్రజలకు అంకితం చేస్తాం అన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు, కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - రాపూరు
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.05/2025 తేది: 12.03.2025

టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలము, రాపూరు గ్రామ పంచాయతికి చెందిన ఈ క్రింది షెడ్యూలులో కనపరిచిన పారిశుద్ధ్య సిబ్బంది సరఫరా చేయుటకు ఎదురుగా పొందుపరిచిన టెండరు ధరావత్తు రుసుము చెల్లించి సీల్డు టెండర్లు 17.03.2025 ఉదయం 11.00గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు రాపూరు గ్రామ పంచాయతి కార్యాలయంలో స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షమున తెరవబడును. సదరు వివరములు కార్యాలయపు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	టెండర్ ధరావత్తు
	తే. 01.4.2025ది నుండి తే 31.03.2026 ది వరకు ఒక సం॥ కాలమునకు గ్రామ పంచాయతి ఏరియాలో వీధులు శుభ్రముగా చిమ్ముటకు (మరియు) స్లైడ్ కాలువలు శుభ్రము చేయుటకు స్వీపర్లు 18(పద్దెనిమిది) (మరియు) రక్షిత మంచినీటి సరఫరా చేయు పంపు ఆపరేటర్లు-11 (పదకొండుమంది) పార్కు వాచ్మెన్-1 ఒకటి, కార్యాలంగుము నైట్ వాచ్మెన్-1 (ఒకటి), డ్రైవర్లు -2 (రెండు), మొత్తము సిబ్బంది 33 మందిని సప్లయి చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై నియామకం మీద మనిషి ఒకటికి రోజు ఒకటికి రేటు నెల 18 రేటు నమోదు చేయవలెను. సప్లయి చేయు మొత్తము 33 మందిని గ్రామ పంచాయితికి సంబంధించిన ఇతర పనులు నిర్వహణకు వినియోగించబడును. జిపో ఎంఎస్. నెం. 551.	రూ. 1000

గమనిక: పై తెలిపిన టెండర్లు తేది యందు అనివార్య కారణముల వలన ప్రభుత్వం తెలపు దినముగా ప్రకటించిన యెడల మరుదినమునకు వాయిదా చేయబడునని తెలియజేయడమైనది.

సం//- అట్ల కవిత, పంచాయతీ కార్యదర్శి, రాపూరు గ్రామ పంచాయితీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

లేగుంటపాడు గ్రామ పంచాయతీ కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.01/2025 తేది:11-3-2025

టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం,లేగుంటపాడు గ్రామపంచాయతీ 2025-2026 సం॥నకు ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతి పై సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది: 22-3-2025 శనివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు లేగుంటపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వద్ద గాని లేదా వారి అనుమతి పొందిన వారి వద్ద గాని టెండర్లు దాఖలు పరచవలేను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో చూపిన ధరావత్తు చెల్లించి, టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

వ.నెం.	టెండర్ వివరములు	టెండర్ ధరావత్తు
	(తేది 01.04.2025 నుండి 31.03.2026 వరకు పనిచేయుటకు)	
1	కాంట్రాక్ట్ స్వీపర్లు-02	1000.00
2	కాంట్రాక్ట్ పంప్ ఆపరేటర్లు -02	

సం/- షేక్ సలీమ్, పంచాయతీ కార్యదర్శి
లేగుంటపాడు గ్రామ పంచాయతీ, కోవూరు మండలం

వీరిచలపతన్నను విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతాం

బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త దళిత అన్ననునాయకుడు వీరచలపతన్నను విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామని వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం అధ్యక్షులు బట్టా విల్సన్,వైసిపి సీనియర్ నాయకుడు మోర్ల భరత్‌కుమార్,ఎస్‌సిసెల్ కోవూరు నియోజకవర్గం అధ్యక్షులు అనపల్లి ఉదయ్‌బాస్కర్, లా అధ్యక్షులు కోరికల చంద్రశేఖర్, దళితనాయకులు గంటా తిరుపాల్, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, దేవిడ్, కుప్పాపవన్, గంట ఉదయ్ హెచ్చరించారు. బుచ్చి నగర పంచాయితీలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు తెలుగుదేశం న

నృత్యకళాకారులను అభినందించిన గుంటుపల్లి శ్రీదేవి చౌదరి

కావలిరూరల్, మార్చి11 ప్రభాతవార్త : కావలి నియోజకవర్గం బోగోలు మండలం కొండబిట్రగుంట బిలకూటక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్యకళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖిత శిష్యులు చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమ లో ప్రత్యేకంగా ప్రదర్శించిన శ్రీ శ్రీనివా సకళ్యా ణం నృత్యరూపకం చూపరులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. నృత్యప్రదర్శన అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను కావలి ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల డైరక్టర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి అభినందించి మాట్లాడారు. కళలను మరింత ముందుకు తీసుకునివెళ్లి కావలికి మరింతపేరు తీసుకురావాలని నాట్యగురువు గంగపట్నం లిఖితకు తెలియచేశారు. శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్యరూపకం ఎంతో అద్భుతంగా ఉందని తెలిపారు. నృత్యప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలను అందచేశారు. నాట్యగురువు గంగపట్నం లిఖిత మాట్లాడారు. తమకు ఈ చక్కని అవకాశాన్ని కల్పించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి టిడిపి కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, శ్రీదేవి దంపతులకు ఆలయ ఈఓ అరవ రాధాకృష్ణకు, శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ శ్రీరాంమాల్యాద్రికి నృత్యప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలు డొనేట్ చేసిన డాక్టర్ శివప్రసాద్, జయంతి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

ఎమ్మెల్సీ బీదను సత్కరించిన మన్నవ రవిచంద్ర

కావలిరూరల్, మార్చి11 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర రెండవసారి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభసందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మంగళవారం ఆయనను పుష్పగుచ్చాన్ని అందచేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి బాలకృష్ణచౌదరి, టిడిపి నాయకులు మన్నం కోటయ్యచౌదరి, వై.గోపీచంద్‌లు పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడు, మోషేన్‌రాజులను కలిసిన రవిచంద్ర

నెల్లూరు ,మార్చి11, ప్రభాత వార్త-వైద్యం : అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడిని అసెంబ్లీలోని వారి ఛాంబర్, ఎమెల్యే కోటా ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన రవిచంద్రను అభినందించిన అయ్యన్నపాత్రుడు, ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజును మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర కలిశాడు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు, మోషేన్ రాజులకి శాలువా కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా వారు ఇరువురు రవిచంద్రకి శుభాకాంక్షలు తెలియజేశారు.

బకాయిలను వేగవంతంగా వసూళ్లు చేయండి

నెల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త-వైద్యం : ఆర్థిక ఏడాది ముగుస్తున్న తరుణంలో రావాల్సిన రెవెన్యూ బకాయిలను వేగవంతంగా వసూళ్లు చేయాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ అధికారులను ఆదేశించాడు. మంగళవారం నగరంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులు, అకౌంట్స్ విభాగపు అధికారులతో ఎస్ఈ టెలికాన్ఫరెన్స్ నిర్వహించాడు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ తో ఆక్వా రైతులకు విద్యుత్‌ను అందిస్తున్న ఇంకా బకాయిలు ఉంటున్నాయని వెంటనే వసూళ్లు చేయాలని ఆదేశించారు. సూర్యఘర్ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి ఇంకా ఎక్కువగా తీసుకెళ్లాలని తెలిపారు. హెల్తీ, వెల్తీ హ్యాపీ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంలో భాగంగా సోలార్ విద్యుత్ వ్యవస్థ వైపు అందరూ అడుగులు వేయాలన్నదే మన ముఖ్యమంత్రి ఆశయం అని ఆ విధంగా మనం అడుగు వేస్తే విజన్-2047 భాగస్వాములు అవుతావని తెలియజేశారు. గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏపీ ఎస్పీడీసీఎల్ వెబ్ సైట్‌లో గాని లేదా విద్యుత్ ఉప కేంద్రంలోని అధికారులు కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక కిలో వాట్‌కు డవలప్‌మెంట్ ఛార్జీలు 2వేలు కట్టవలెను కానీ ఈ స్కీం కింద 1000 రూపాయలు కడితే సరిపోతుంది. సెక్యూరిటీ డిపాజిట్‌లో మార్పు ఉండదు. కిలో వాటుకు 200 లు కట్టవలెను. కొన్ని సంవత్సరాల క్రింత కనెక్షన్ తీసుకున్న వారికి వినియోగం అప్పటితో పోలీస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడుతో సమస్య నెలకొంటుంది. తనిఖీల సమయంలో అధిక లోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డవలప్‌మెంట్ చార్జెస్ లో 50 శాతం రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. కాబట్టి వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్(జిల్లా సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్) శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళీ పాల్గొన్నారు.

రామావతారంలో శ్రీ ప్రసన్నవెంకటేశ్వరుడు

బిట్రగుంట మార్చి 11 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షికబ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజైన మంగళవారం రామావతారంలో హనుమంతవాహనం పైన కొండ బిట్రగుంట,పాతబిట్రగుంట పురవీదులలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవాన్ని నిర్వహి ంచారు .బ్రహ్మోత్సవలసందర్భంగా దేవస్థానం ను విద్యుత్దీపాలతో సుందరంగా అలంకరణ చేసారు.

బ్రహ్మోత్సవాలలో నేడు : కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం మోహినిఉత్సవం, రాత్రికి గరుడసేవ నిర్వహించబడతాయని ఈఓ రాధాకృష్ణ తెలిపారు. పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభం.బ్రహ్మోత్సవలసందర్భంగా 12వతేదీ నుండి 15వ తేదీ వరకు కీలకం కావడంతో శాంతిభద్రతలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, చోరీలనివారణ, నిఘా కోసం ఔట్ పోస్ట్ లో ప్రత్యేక సిబ్బంది డివిజన్ పరిధిలో వారు నిర్వహించనున్నారు. నేటినుంచి ఆర్టిసి సర్వీసులు.బహ్మోత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తులకోసం కావలి ఆర్టిసి డిపో ద్వారా బుధవారం నుండి ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు ఆర్టిసి అధికారులు తెలిపారు.

హనుమంతసేవ ఉత్సవంలో శ్రీవేణుగోపాలస్వామి వారు

బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో కొలువైవున్న శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా హనుమంతసేవ ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఉభయకర్తలుగా పెనాక అమర్‌నాద్‌రెడ్డి వ్యవహరి ంచారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ నిర్వహి ంచారు.పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

చెట్ల నరికివేతపై పరిశీలన

వరికుంటపాడు, మార్చి 11, ప్రభాతవార్త : మండలంలోని నక్కలగండి రిజర్వాయర్ ప్రాంతంలో అనుమతులు లేకుండా అక్రమంగా కలప తరలించారని వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఇరిగేషన్ డీఈఈ రమణారావు పరిశీలించారు. డ్యామ్ ప్రాంతం మొత్తం కలియతిరిగి చెట్లు నరికిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లు నరికిన విషయం నా దృష్టికి రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విలువైన సంపదను తరలించిన వారిని గుర్తించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లి చెరువు వద్ద జరుగుతున్న నీటి కొలను పనులను ఆయన పరిశీలించారు. త్వరలోనే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ అంకులయ్య, టీడీపీ నేత పోకా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించటమే లక్ష్యం

నెల్లూరు,మార్చి11 ప్రభాతవార్త-విద్య : తమ విద్యార్థులతోపాటూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటమే తమ లక్ష్యమని జెనెక్స్ విద్యాసంస్థల చైర్మన్ వంగళరెడ్డి, డైరెక్టర్ కొండల్‌రావులు తెలిపారు. మంగళవారం నగరంలోని సాధనిక పార్థసారథి నగర్‌లోని జెనెక్ స్ విజన్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన24-7 ఎఐ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది.ఈ ఎంపికల్లో జెనెక్స్‌కు చెందిన డిగ్రీ, పిజీ కళాశాలల విద్యార్థులతోపాటూ జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులకు కంపెనీ ప్రతినిధులు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలునిర్వహించగా 30మందికి పైగా విదా య్రర్థులు అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉద్యోగాలకు ఎంపికైన వారికి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఇటువంటి ప్రాంగణ ఎంపికలను మరిన్ని నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటమే తమ కోరిక అనితెలిపారు. ఇందుకోసం ఇప్పటికే అనేక కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. ఇప్పటికే వందలమంది విదా య్రర్థులకు తమ విద్యాసంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పిజీ కళాశాల ప్రిన్సిపాల్ తేజ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన

సైదాపురం, మార్చి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని తురిమెర్ల గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీపీటీ సెంటర్లకు సంబంధించి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. తేమశాతం 17కంటే ఎక్కువ ఉన్న వరిని కూడా సేకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వాహనంలోనే సేకరించిన వరిని తరలించడం జరుగుతుందని రైతులు ట్రాక్టర్ పెట్టుకుంటే వాటికి జీపీఎస్ అమర్చడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా రైతులు డైరెక్టుగా ఏజెన్సీతో గాని, మిల్లర్లతో గాని మాట్లాడితే నష్టపోయే అవకాశం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ, గ్రామ వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడే వైసిపి ఆధ్వర్యంలో యువత పోరు విజయవంతం చేయమంటూ పిలుపునిచ్చిన చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త : వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో బుధవారం యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినారు. ఇందుకు సంబందించి నెల్లూరు జిల్లా యువత పోరు కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి యువత విద్యార్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ వరకు వెళ్ళి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు, యువత పాల్గొనాలని విజయవంతం చేయాలంటూ సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు.

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చైతన్య

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 7 ప్రభాత వార్త: ప్యర్యావరణ పరిరక్షణకై ప్రభుత్వం నిర్దేశించిన 120 మైక్రోన్ల కన్నా తక్కువ స్థాయి ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య హెచ్చరించారు. స్థానిక స్టోన్ హౌస్ పేట ప్రాంతంలో 9 ప్లాస్టిక్ ఉత్పత్తుల హోల్సేల్ దుకాణాలపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ 80 కేజీల ఉత్పత్తులను గుర్తించి సీజ్ చేశారు. దుకాణాల యజమానులకు 60 వేల రూపాయల జరిమానా విధించి, మరోసారి నిషేధిత ఉత్పత్తుల విక్రయాలు జరిపితే దుకాణాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిషేధిత ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్టవ్యతిరేకమైన చర్యలని ప్రజలంతా అవగాహన పెంచుకుని, బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత ఉత్పత్తులపై క్రయ,విక్రయాల పై తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ తెలియజేసారు. ఈ దాడుల్లో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ళ కాలనీలను పరిశీలించిన హౌసింగ్ ఇఇ

సంగం మార్చి 11 ప్రభాతవార్త : సంగం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ ఇళ్ళ కాలనీలను హౌసింగ్ ఇఇ మోహన్‌రావు, ఇన్‌చార్జి డిఇ గౌస్ మొహుద్దిన్ పరిశీలించారు. 1.0 లో మంజూరు అయిన లబ్దిదారులకు ఇళ్ళకు ప్రభుత్వం అదనంగా ఎస్‌సి,బిసిలకు 50 వేలు ,ఎస్‌టిలకు 75 వేలు రూపాయాలు మంజూరు చేసిందని అన్నారు. లబ్దిదారులు ముందుకు వచ్చి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. మే 31 నాటికి 1.0లో మంజూరైన ఇళ్ళు నూరు శాతం పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి అయిన ఇళ్ళు జూన్ 12న సిఎం ప్రారంభిస్తారని తెలిపారు.

పురుగుమందుతాగి కౌలురైతు ఆత్మహత్యాయత్నం

కావలిరూరల్, మార్చి11 ప్రభాతవార్త : మనస్తాపానికిగురై కౌలురైతు పురుగుమందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కావలిరూరల్ మండలం తాళ్లపాలెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, కావలిరూరల్ పోలీసుల వివరాలమేరకు తాళ్లపాలెం గ్రామానికి చెందిన నూకలపాటి శివప్రసాద్‌రెడ్డి తనబావ అయిన చలంచర్ల శ్రీనివాసులురెడ్డికి అదే గ్రామంలో పదెకరాల పొలాన్ని కొనుగోలు చేయించడం జరిగింది. నూకలపాటి శివప్రసాద్‌రెడ్డి అదేపొలంలో రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని వరిపైరువేసి కోత కోస్తున్నసమయంలో అదే గ్రామానికి చెందిన పుచ్చలపల్లి అభిషేక్‌రెడ్డి, వారి కుటుంబసభ్యులు ఈ పొలం మాదిఅనిఅడ్డుకోగా మనస్తాపానికి చెంది నూకలపాటి శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మికాంతమ్మ ఇద్దరూ పురుగుమందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇది గమనించిన స్థానికులు 108కు సమాచారమిచ్చి కావలి ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగింది. మెరుగైన వైద్యంకోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కావలిరూరల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగంగా వ్యర్థాలు వేసే వారికి జరిమానాలు విధించండి : కమిషనర్ సూర్యతేజ.

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 11 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగరంలోని 51వ డివిజన్ ఏ.బీ.ఎన్ కాంపౌండ్, అరవపాలెం, దండు వారి వీధి, కపాటి పాలెం, రైల్వే ఫీడర్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. చెత్త సేకరణ వాహనాల ద్వారా మాత్రమే ప్రతి ఇంటి నుంచి వ్యర్థాలను సేకరించాలని, ఏ.బి.ఎం కాంపౌండ్ ప్రాంగణంలో చెత్త వేస్తున్న వారిని గుర్తించి, అపరాధ రుసుము విధించవలసినదిగా ఆదేశించారు. అక్కడ వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించేందుకు గాను సిబ్బందిని నియమించవలసినదిగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్యకు ఆదేశాలు ఇచ్చారు.స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ప్రజలు అందరూ పాల్గొనేలా అవగాహన కల్పించాలని, దోమల వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ వార్డు సచివాలయ కార్యదర్శులకు సూచించారు.అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలలో జంగల్ క్లియరెన్స్ చేయించాలని, స్వయంగా శుభ్రపరచుకునేలా ఖాళీ స్థలం యజమానులకు నోటీసులు ఇచ్చి, వారి సొంత ఖర్చులతో శుభ్రము చేసుకునేలా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగము అధికారులకు సూచించారు. రైల్వే ఫీడర్స్ రోడ్డులో కాలువపై అక్రమంగా నిర్మించిన రాంపులు వల్ల నీటిపారుదలకు అడ్డంకిగా ఉన్నందున అనవసరమైన చోట రాంపులు తొలగించి కాలువలలో నీరుపారుదలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అలాగే రోడ్డుపై నిరుపయోగ స్థితిలో నిలిపియున్న వాహనములను పోలీసు వారి సహకారంతో తొలగించవలసినదిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రకాష్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దు జిల్లా డిఆర్‌డిఏ పిడి గంగా భవానీ

చేజర్ల మార్చి 11 ప్రభాతవార్త : రైతులు ఎంతో శ్రమించి ఆరుకాలం పండించినటువంటి ధాన్యాన్ని దళారులు వ్యాపారు లును నమ్మి తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని ప్రభు త్వం ఏర్పాటు చేసిన ధాన్యంను విక్రయిస్తే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా డిఆర్‌డిఎ పిడి గంగా భవానీ తెలియజేశారు. మంగళవారం చేజర్ల,రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలుపై రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం డిఆర్‌డిఎ పడి మాట్లాడుతు మండలంలో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యం పుట్టి 19720 రూపాయాలు సాధరణ రకం ధాన్యం పుట్టి 19550 రూపాయాలు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని తెలియజేశారు. రైతులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన వెంటనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేస్తుందన్నారు. రైతులకు మద్దతుగా జిల్లా అధికారులు,మండలాధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే గొల్లపల్లి గ్రామంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు బి .మురళీ, ఎంపిడిఓ విజయలలిత, ఏపిఎం సుజన,సొసైటీ అధికారి దొరస్వామిరెడ్డి కూటమి రైతులు పాల్గొన్నారు.

బీదను సన్మానించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త-వైద్యం : కష్టపడిన వారికి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు వస్తుందనటానికి బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ రావడమే నిదర్శనమని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్‌దాఖలు చేసిన అనంతరం అమరావతిలో బీద రవిచంద్రని కోటంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అధినేత ఎలాంటి బాధ్యతను అప్పగించిన విజయవంతంగా పూర్తి చేయడంలో రవిచంద్ర సిద్ధహస్తులంటూ కొనియాడారు. తన ఆత్మీయ సోదరుడికి ఎమ్మెల్సీ అవకాశం రావడం సంతోషంగా ఉందని కోటంరెడ్డి వెల్లడించారు.

కూటమి ప్రభుత్వంతోనే గిరిజనులు అభివృద్ధి

- జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు

ముత్తుకూరు, మార్చి 11, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వంతోనే గిరిజనులు అభివృద్ధి జరుగుతుందని జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారు. ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం గ్రామం నందు గిరిజన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగున ఉన్న పేద గిరిజనులు ఇప్పటికీ కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో 50 కుటుంబాలకు ఒక వాలంటరీని పెట్టారు కానీ ఎక్కడ కూడా గిరిజనులకు న్యాయం జరిగినటువంటి పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం గిరిజనులకు అండగా గిరిజనులకి కనీస వసతులు కల్పించే విధంగా వాళ్ళకి రేషన్ కార్డు కావచ్చు ఆధార్ కార్డు కావచ్చు పెన్షన్ కావచ్చు ఉండటానికి ఇల్లు కావచ్చు ఇవన్నీ కూడా ముందు అట్టడుగున ఉన్న గిరిజనలకి ఏర్పాటు చేయాలని అటువంటి ఆలోచనతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా గిరిజనుల కాలనీలన్నీ కూడా అభివృద్ధి చేసేదానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా కృష్ణపట్నం పెద్ద సంఘం నందు పర్యటించి, వాళ్ళ కనీస వసతులను కూడా ఏర్పాటు చేసే దానికి కూటమి తరుపున అడుగుల ముందుకు వేస్తామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, సందూరి శ్రీహరి, చిన్న, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.